# చదువు

10 ■ e-mail: edc@eenadu.in

హైదరాబాద్ ఈనాడు

బుధవారం జూన్ 21, 2023


## నోటిఫికేషన్స్

### ప్రవేశాలు

**ఐజీఆర్‌యూపీలో ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీరింగ్**

యూపీ రాష్ట్రం అమేథీలోని ఇందిరాగాంధీ రాష్ట్రీయ ఉరాన్ అకాడమీ 2023-24 విద్యాసంవత్సరానికి ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీరింగ్‌లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

**ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజినీరింగ్ ప్రోగ్రామ్:** 30 సీట్లు

**అర్హత:** అభ్యర్థులు గుర్తింపు పొందిన బోర్డు లేదా విశ్వవిద్యాలయం నుంచి 10+2 (ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్) లేదా డిప్లొమా (ఏరోనాటికల్, మెకానికల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్) ఉత్తీర్ణులై ఉండాలి.

**వయసు:** 17 సంవత్సరాలు నిండి ఉండాలి.

**ఎంపిక:** 10+2/ డిప్లొమాలో సాధించిన మార్కుల ఆధారంగా.

**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 30-06-2023.

**వెబ్‌సైట్:** https://igrua.gov.in/

**ఎన్ఐటీసీ ఇండియాలో క్రాఫ్ట్‌మెన్ ట్రైనింగ్ స్కీమ్**

న్యూదిల్లీలోని మినిస్ట్రీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్, నేషనల్ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ సెంటర్ క్రాఫ్ట్‌మెన్ ట్రైనింగ్ స్కీమ్ కింద పారా మెడికల్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

1. హెల్త్ శానిటరీ ఇన్‌స్పెక్టర్: 216 సీట్లు; శిక్షణ కాలం: ఏడాది.
2. ఫిజియోథెరపీ టెక్నీషియన్: 60 సీట్లు; శిక్షణ కాలం: ఏడాది.
3. డెంటల్ ల్యాబ్ టెక్నీషియన్: 24 సీట్లు; శిక్షణ కాలం: రెండేళ్లు.
4. రేడియాలజీ టెక్నీషియన్: 20 సీట్లు; శిక్షణ కాలం: రెండేళ్లు.

**అర్హత:** కోర్సును అనుసరించి పదో తరగతి, పన్నెండో తరగతి.

**వయసు:** 01.08.2023 నాటికి కనీసం 14 సంవత్సరాలు నిండి ఉండాలి.

**ఎంపిక:** ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ ప్రాతిపదికన ప్రవేశాలు కల్పిస్తారు.

**రిజిస్ట్రేషన్ ఫీజు:** రూ.500.

**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 03-07-2023.

**వెబ్‌సైట్:** https://www.nitcindia.com/

**సెస్, హైదరాబాద్‌లో పీహెచ్‌డీ ప్రోగ్రామ్**

హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ (సెస్) తెలంగాణ యూనివర్సిటీ (నిజామాబాద్) సహకారంతో రెగ్యులర్ పీహెచ్‌డీలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

**మొత్తం సీట్ల సంఖ్య:** 12

**పీహెచ్‌డీ విభాగాలు:** 1. ఎకనామిక్స్ 2. సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ సోషల్ వర్క్ 3. డెవలప్‌మెంట్ స్టాటిస్టిక్స్ 4. పొలిటికల్ సైన్స్/ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ 5. కామర్స్/ బిజినెస్ మేనేజ్‌మెంట్

**అర్హత:** సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులతో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ లేదా ఎంఫిల్.

**ఎంపిక:** ప్రవేశ పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 09-07-2023.

**ప్రవేశ పరీక్ష (ఆన్‌లైన్/ ఆఫ్‌లైన్) తేదీ:** 27-07-2023.

**ఇంటర్వ్యూకు ఎంపికైన అభ్యర్థులు జాబితా వెల్లడి:** 17-08-2023.

**కోర్సు ప్రారంభం:** 2023, ఆగస్టు చివరి వారం.

**వెబ్‌సైట్:** https://cess.ac.in/

### అప్రెంటిస్‌షిప్

**సింగరేణి కాలరీస్‌లో అప్రెంటిస్‌షిప్ శిక్షణ**

కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, హెచ్ఆర్‌డీ విభాగం 2023-24 సంవత్సరానికి వివిధ ట్రేడుల్లో అప్రెంటిస్‌షిప్ శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

**ట్రేడ్‌లు:** ఎలక్ట్రానిక్స్, ఫిట్టర్‌లు, టర్నర్, మెషినిస్ట్, మెకానిక్ మోటార్ వెహికల్, డ్రాఫ్ట్స్‌మ్యాన్ (సివిల్), మెకానిక్ డీజిల్, మౌల్డర్, వెల్డర్.

**అర్హత:** పదో తరగతితో పాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ.

**వయసు:** 18 నుంచి 28 సంవత్సరాల మధ్య ఉండాలి.

**స్టైపెండ్:** ట్రేడును బట్టి నెలకు రూ.7,700 నుంచి రూ.8050 వరకు.

**ఎంపిక:** ఐటీఐ ఉత్తీర్ణుల సీనియారిటీ ఆధారంగా. సీనియారిటీ ప్రకారం అభ్యర్థులు ఎక్కువసంఖ్యలో ఉంటే ఐటీఐ మార్కులను పరిగణిస్తారు.

**దరఖాస్తు:** ఎస్‌సీసీఎల్ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని హార్డ్ కాపీ, సంబంధిత ధ్రువపత్రాలను జతచేసి రిజిస్టర్డ్ పోస్టు/ కొరియర్/ వ్యక్తిగతంగా ఏదైనా ఎంవీటీసీ కేంద్రాల్లో అందజేయవచ్చు.

**దరఖాస్తుకు చివరి తేదీ:** 30-06-2023.

**వెబ్‌సైట్:** https://scclmines.com/scclnew/index.asp

### ఉద్యోగాలు

**రిజర్వ్ బ్యాంకులో జూనియర్ ఇంజినీర్ పోస్టులు**

ముంబయి ప్రధాన కేంద్రంగా గల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కింది విభాగాల్లో జూనియర్ ఇంజినీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**జూనియర్ ఇంజినీర్ (సివిల్/ ఎలక్ట్రికల్):** 35 పోస్టులు

**అర్హతలు:** కనీసం 65% మార్కులతో డిప్లొమా/ డిగ్రీ (సివిల్ ఇంజినీరింగ్/ ఎలక్ట్రికల్ లేదా ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజినీరింగ్) ఉత్తీర్ణులై ఉండాలి.

**వయసు:** 01/06/2023 నాటికి 20 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండాలి.

**ఎంపిక:** ఆన్‌లైన్ పరీక్ష, లాంగ్వేజ్ ప్రొఫిషియన్సీ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా.

**దరఖాస్తు రుసుము:** జనరల్/ ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.450. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులకు రూ.50.

**ఆన్‌లైన్ దరఖాస్తు, పరీక్ష ఫీజు చెల్లింపు చివరి తేదీ:** 30-06-2023.

**ఆన్‌లైన్ పరీక్ష తేదీ:** 15-07-2023. **వెబ్‌సైట్:** https://www.rbi.org.in/

---

నేర పరిశోధన, దర్యాప్తులపై ఆసక్తి ఉన్నవారికి సరైన సబ్జెక్టు- క్రిమినాలజీ. ఇప్పుడిప్పుడే మనదేశంలో దీనిపై అవగాహన పెరుగుతోంది. ఈ కోర్సులు పూర్తి చేసుకున్నవారు క్రైమ్ ఇన్వెస్టిగేషన్, ఫోరెన్సిక్, సైబర్ క్రైమ్ విభాగాల్లో కొలువులు పొందొచ్చు. నిత్యం సవాళ్లతో సరికొత్తగా అనిపించే ఈ కెరియర్ గురించి మరిన్ని వివరాలు పరిశీలిస్తే..

# కొత్త పంథా.. క్రిమినాలజీ

నేర దర్యాప్తులో.. నేరాలను, నేరగాళ్లను అంచనా వేయడంలో క్రిమినాలజీ పాత్ర కీలకం. ఈ నిపుణులు తమ అనుభవాన్నీ, ఆలోచనలనూ రంగరించి పోలీసులకు సాయం చేస్తారు. నేరం జరిగినప్పుడు బాధితులకు సాంత్వన చేకూర్చడంలో, నేరగాళ్లకు శిక్ష పడటంలో వీరి సేవలు అవసరం. ఈ కోర్సులు చదవడం చక్కటి అవకాశాలకు నాంది పలుకుతుంది. ఈ కోర్సుల్లో చేరినవారు క్రిమినాలజీతోపాటు లా, రిసెర్చ్ మెథడ్స్, సోషియాలజీ, సైకాలజీ.. తదితర సబ్జెక్టులనూ అధ్యయనం చేస్తారు.

- ఏటా పెరుగుతోన్న నేరాలు క్రిమినాలజీ నిపుణులకు అవకాశాలు పెంచుతున్నాయి. అందులోనూ డిజిటల్ ఫార్మాట్‌లో ఈ అవసరం మరీ ఎక్కువ ఉంది. ఇంటర్ అన్ని గ్రూపుల విద్యార్థులూ యూజీ క్రిమినాలజీ కోర్సుల్లో చేరవచ్చు. క్రిమినాలజీ/ సైకాలజీ/ సోషియాలజీ గ్రాడ్యుయేట్లు పీజీలో రాణించగలరు.
- ఈ కోర్సులు చదివిన వారు ప్రభుత్వాలు, పోలీసు శాఖ, ప్రైవేటు సంస్థలు, ఎన్‌జీవోలతో కలిసి పనిచేసే అవకాశం ఉంటుంది.
- క్రిమినాలజీలో క్రిమినల్ బిహేవియర్, లీగల్ ఫీల్డ్స్, సైకాలజీ, స్టాటిస్టిక్స్, ఆంత్రొపాలజీ.. ఇవన్నీ కలిసి ఉంటాయి. ఈ విద్యార్థులు సంబంధిత సబ్జెక్టులన్నీ నేర్చుకుంటారు. వీరు ప్రధానంగా..

★ నేరాలకు పాల్పడే వారి వ్యక్తిత్వాలను అంచనా వేయడం
★ నేరాలకు కారణాలను అన్వేషించడం
★ వ్యక్తులు - సమాజం మీద ఈ నేరాల ప్రభావాన్ని గుర్తించడం
★ నేరాలను అదుపుచేసే పద్ధతులను సూచించడం.. వంటి విధులు నిర్వహిస్తారు.

నిజానికి ఇది కాస్త కొత్త సబ్జెక్టు. గత 200 ఏళ్లుగా మాత్రమే ప్రపంచవ్యాప్తంగా దీనిపై లోతైన అధ్యయనం జరుగుతోంది.

**ఇవీ సంస్థలు**

క్రిమినాలజీలో ఎక్కువ సంస్థలు పీజీలో కోర్సులు అందిస్తున్నాయి. యూజీ స్థాయిలో పరిమిత సంస్థల్లోనే ఈ కోర్సు అందుబాటులో ఉంది. ఏదైనా యూజీతో రెండేళ్ల ఎంఏ/ఎమ్మెస్సీ క్రిమినాలజీ కోర్సులో చేరవచ్చు. కొన్ని సంస్థలు సీయూసెట్ పీజీతో అవకాశం కల్పిస్తున్నాయి. నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ, టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్, మద్రాస్ యూనివర్సిటీ, లఖ్‌నవూ యూనివర్సిటీ, పుణె యూనివర్సిటీ, గురుగోవింద్ సింగ్ ఇంద్రప్రస్థ యూనివర్సిటీ, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫోరెన్సిక్ సైన్స్ అండ్ క్రిమినాలజీ.. తదితర సంస్థలు ఈ కోర్సులో పేరొందాయి. పీజీ తర్వాత పీహెచ్‌డీ పూర్తి చేసుకోవచ్చు.

**చదివేవారు..**

క్రిమినాలజీ చదివేవారికి సమాజం, మనుషుల పట్ల ఆసక్తి ఉండాలి. సైకాలజీ, సోషియాలజీపై కనీస అవగాహన అవసరం. నిజానికి ఇది కాస్త ఛాలెంజింగ్ సబ్జెక్టు. ఇబ్బందికరమైన, మనసు చలించే విధమైన వాతావరణంలో పనిచేయాల్సి వస్తుంది. అందువల్ల స్వతహాగా ఆసక్తి, స్థిరమైన మానసిక ఆరోగ్యం ఉన్నవారే దీన్ని ఎంచుకోవడం మంచిది.

**ఎందుకు అవసరం**

సాంఘిక కార్యకలాపాలు పెరుగుతున్నప్పుడు, జరగకూడని నష్టం జరుగుతున్నప్పుడు.. వాటికి అడ్డుకట్ట వేసేందుకు క్రిమినాలజీ అవసరం పడుతుంది. నేరం వెనుక ఆర్థిక, మానసిక, సామాజిక కారణాలు ఏంటో తెలుసుకునేందుకు ఇది ఉపయోగపడుతుంది.

★ క్రిమినాలజిస్టులు నేరస్థుడి దృష్టితో ఆలోచించి కేసును పరిష్కరించడంలో సాయపడతారు. అయితే పూర్తిగా కేసును పరిష్కరించడం వారి పని కాదు. ఆ వ్యవస్థకు తామొక బలమైన వనరుగా ఉపయోగపడతారు.
★ నేరాల నియంత్రణ, నిరోధం, చట్టం - పాలసీ తయారీ వ్యవస్థలతో వీరు అనుసంధానమై పనిచేస్తారు.

**కోర్సులు**

క్రిమినాలజీలో డిప్లొమా, పీజీ డిప్లొమా, బీఏస్సీ, ఎంఏ, ఎమ్మెస్సీ చదివే వీలుంది. అధికశాతం దీనికి అనుబంధంగా పోలీస్‌సైన్స్, క్రిమినల్ అడ్మినిస్ట్రేషన్, పోలీస్ అడ్మినిస్ట్రేషన్, జస్టిస్, క్రిమినల్ జస్టిస్ సిస్టమ్, ఫోరెన్సిక్ సైన్స్ సబ్జెక్టులు ఉంటాయి. ఈ కోర్సులో చేరిన విద్యార్థులు సబ్జెక్టుతోపాటు క్రిటికల్ థింకింగ్, అనలిటికల్, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై దృష్టిపెట్టాలి.

**ఎలా ఉంటాయంటే..**

మనదేశంలో నేరాల రేటు అధికం. అలాగే పునరావాసం అనే అంశానికి ప్రాధాన్యం పెరుగుతోంది. నేరాల్లేని దేశాన్ని తయారు చేయాలంటే క్రిమినాలజిస్టులకు అధికంగా ఉద్యోగాలు సృష్టించడం అవసరం.

**క్రిమినాలజిస్ట్ :** క్రిమినల్ ఏవిధంగా ఆలోచిస్తున్నాడు.. అతని నేరం తీరు ఎలా ఉంది అనేది ప్రధానంగా తెలిసేది వీరి వల్లనే. వీరు నేరుగా క్రిమినల్స్‌తో మాట్లాడటం ద్వారా, వారిని గమనించడం ద్వారా వ్యక్తిత్వాన్ని అంచనా వేస్తారు.

**క్రైమ్ అనలిస్ట్ :** సాక్ష్యాలు, వేలిముద్రలు, ఇతర క్రైమ్ సీన్ వస్తువులను విశ్లేషించడం వీరి విధి. అధికారుల అనుమతులు, విధి విధానాలకు తగిన విధంగా పనిచేయాలి. నిజానికి నేరాన్ని రుజువు చేయడంలో సాక్ష్యాలది కీలకపాత్ర. ఈ విషయంలో క్రైమ్ అనలిస్ట్‌లు అత్యంత అప్రమత్తంగా ఉంటూ తమ విధులను నిర్వర్తించాల్సి ఉంటుంది. తాము గుర్తించిన అంశాలు అన్నింటినీ విశ్లేషించి చివరిగా నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. అందువల్ల వీరికి బలమైన విశ్లేషణాత్మక నైపుణ్యాలు అవసరం.

**క్రిమినాలజీ అధ్యాపకులు:** టీచింగ్, రిసెర్చ్ మీద ఆసక్తి ఉన్న వారికి... క్రిమినాలజీని మరింత లోతుగా అధ్యయనం చేసి ముందుకు తీసుకెళ్లాలన్న ఆలోచన ఉన్నవారికి ఇది సరైన ఎంపిక. తమ రిసెర్చ్‌లతో పేపర్స్‌ను పబ్లిష్ చేయడం, సబ్జెక్టు ఉన్నతికి కృషి చేయడం చేయవచ్చు.

**ఫోరెన్సిక్ సైకాలజిస్ట్:** వీరు నేరగాళ్ల మనస్తత్వాన్ని అంచనా వేయడంలో నిపుణులు. వారికేమైనా మానసిక సమస్యలు, అనారోగ్య ఇబ్బందులు ఉన్నాయా... ఏ కారణంతో నేరానికి పాల్పడ్డారు, అందువల్ల ఏ విధంగా కేసును డీల్ చేయాలి, అతని మీద మొత్తంగా వ్యవస్థకు ఒక అంచనా ఇవ్వడంలో వీరి పాత్ర కీలకం.

**డిజిటల్ ఫోరెన్సిక్ అనలిస్ట్:** డిజిటల్ సాక్ష్యాలను సేకరించడం, విశ్లేషించడం, భద్రపరచడంలో వీరు ముఖ్య పాత్ర పోషిస్తారు. రోజురోజుకూ సైబర్‌క్రైమ్ పెరుగుతున్న నేపథ్యంలో సెక్యూరిటీ టీమ్స్‌కి డిజిటల్ అనలిస్ట్ అవసరం చాలా ఉంటుంది. వీరికి కంప్యూటర్ పరిజ్ఞానంతోపాటు నేర దర్యాప్తులో అవగాహన ఉండాలి.

**ఉద్యోగావకాశాలు**

కొన్ని బహుళ జాతి సంస్థలు క్రిమినాలజీ చదివిన వారిని ఫ్రాడ్ అనలిస్ట్, ప్రివెన్షన్ ఆఫీసర్, సైబర్ క్రైం అనలిస్ట్, డిజిటల్ ఫోరెన్సిక్ రిసెర్చర్స్, సైబర్ సెక్యూరిటీ స్పెషలిస్ట్‌గా నియమించుకుంటున్నాయి. ఇవికాక వివిధ ప్రభుత్వ శాఖల్లోనూ ఉద్యోగాలు సంపాదించవచ్చు. అయితే ఇది మన దేశంలో ఇటీవలే ఎదుగుతున్న రంగం. అందువల్ల అవకాశాలు కాస్త తక్కువనే చెప్పాలి. కానీ అదే సమయంలో పోటీ కూడా తక్కువ ఉంటుందనే విషయాన్ని గమనించాలి. అందువల్ల నైపుణ్యం సాధిస్తే సులభంగా రాణించే వీలుంటుంది. ప్రైవేట్ డిటెక్టివ్ ఏజెన్సీలు, మానవ హక్కుల ఏజెన్సీలు, పోలీసు, ఇతర నేర దర్యాప్తు సంస్థలు.. వీటన్నింటిలోకీ ప్రవేశించే వీలుంటుంది. కొందరు క్రిమినాలజీ గ్రాడ్యుయేట్స్ ఫోరెన్సిక్ సైన్స్ టెక్నీషియన్స్‌గా కెరియర్ మొదలుపెడతారు. వీరు క్రైం సీన్స్‌లో సాక్ష్యాలు వెతికి, ల్యాబ్స్‌లో వాటిని అనలైజ్ చేస్తారు. మొత్తంగా క్రిమినాలజిస్ట్, క్రైమ్ అనలిస్ట్, క్రిమినాలజీ అధ్యాపకులు, ఫోరెన్సిక్ సైకాలజిస్ట్‌గా వివిధ కొలువుల్లోకి వెళ్లే అవకాశం ఉంటుంది.

---

# ఎంఎల్ఐఎస్‌సీ చదివితే...?

**ఎంఎల్ఐఎస్‌సీ (మాస్టర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్) చదువుతున్నాను. ఈ కోర్సుతో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు, విదేశాల్లో ఉద్యోగావకాశాలు ఎలా ఉంటాయి?**

**– కె.రామకృష్ణ**

ఎంఎల్ఐఎస్‌సీ చదివినవారికి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో, డిగ్రీ కళాశాలల్లో, యూనివర్సిటీల్లో వివిధ రకాలైన లైబ్రేరియన్ ఉద్యోగాలు అందుబాటులో ఉంటాయి. యూనివర్సిటీల్లో అయితే.. ప్రొఫెషనల్ అసిస్టెంట్, లైబ్రరీ అటెండెంట్, లైబ్రరీ అసిస్టెంట్, జూనియర్ లైబ్రేరియన్, అసిస్టెంట్ లైబ్రేరియన్, డిప్యూటీ లైబ్రేరియన్, లైబ్రేరియన్ లాంటి చాలా ఉద్యోగాలకు మీరు అర్హులవుతారు. వీటితో పాటుగా ఆర్కైవిస్ట్, ఇన్ఫర్మేషన్ సెంటర్ డైరెక్టర్, రికార్డ్ మేనేజర్, డాక్యుమెంటేషన్ ఆఫీసర్ లాంటి ఉద్యోగాల గురించి కూడా ఆలోచించవచ్చు. బ్యాంకుల్లో, మ్యూజియాల్లో కూడా లైబ్రరీ సైన్స్ చదివినవారికి పరిమిత సంఖ్యలో అవకాశాలుంటాయి.

బోధన రంగంపై ఆసక్తి ఉంటే లైబ్రరీ సైన్స్‌లో పీహెచ్‌డీ చేసి, అధ్యాపక ఉద్యోగాలకోసం ప్రయత్నించవచ్చు. విదేశాల్లో కూడా దాదాపుగా పైన పేర్కొన్న ఉద్యోగాలన్నీ అందుబాటులో ఉంటాయి. ప్రైవేటు రంగానికొస్తే - యూనివర్సిటీల్లో, కళాశాలల్లో లైబ్రేరియన్ ఉద్యోగాలు అందుబాటులో ఉంటాయి. లైబ్రరీ సైన్స్ చదివినవారికి మీడియా రంగంలోనూ ఉపాధికి వీలుంటుంది. లైబ్రరీ సైన్స్ పరిజ్ఞానంతో పాటు, కొంత ఐటీ పరిజ్ఞానం కూడా పెంపొందించుకొంటే ఇన్ఫర్మేషన్ అనలిస్ట్, ఇన్ఫర్మేషన్ ఆర్కిటెక్ట్ లాంటి ఉద్యోగాలకు అర్హులవుతారు.

**– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్,** కెరియర్ కౌన్సెలర్

---

చదువు

కెరియర్, ఉన్నతవిద్యలకు సంబంధించి మీకు ఏ సందేహాలు ఉన్నా వాటిని మాకు పంపండి. నిపుణులు సమాధానాలు ఇస్తారు.

మా చిరునామా: చదువు, ఈనాడు కార్యాలయం, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రామోజీ ఫిల్మ్‌సిటీ – 501 512 edc@eenadu.in

---

# ఎన్‌హెచ్‌పీసీలో 388 కొలువులు

## జూనియర్ ఇంజినీర్, సూపర్‌వైజర్‌లు

**హరియాణా రాష్ట్రంలోని ఫరీదాబాద్ ఉన్న ప్రభుత్వరంగ సంస్థ.. మినీరత్న కేటగిరీ నేషనల్ హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్‌పీసీ) వివిధ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆన్‌లైన్‌లో జరిగే కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.**

మొత్తం 388 పోస్టులో జూనియర్ ఇంజినీర్ (సివిల్) 149, జూనియర్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్) 74, జూనియర్ ఇంజినీర్ (మెకానికల్) 63, జూనియర్ ఇంజినీర్ (ఈఅండ్‌సీ) 10, సూపర్‌వైజర్ (ఐటీ) 9, సూపర్‌వైజర్ (సర్వే) 19, సీనియర్ అకౌంటెంట్ 28, హిందీ ట్రాన్స్‌లేటర్ 14, డ్రాఫ్ట్స్‌మ్యాన్ (సివిల్) 14, డ్రాఫ్ట్స్‌మ్యాన్ (ఎలక్ట్రికల్/మెకానికల్) 8 ఉన్నాయి.

అభ్యర్థులకు పోస్టును బట్టి పదో తరగతి, సంబంధిత విభాగంలో ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, పీజీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి. 30.06.2023 నాటికి వయసు 30 సంవత్సరాలు మించకూడదు. గరిష్ఠ వయసులో ఎస్సీ/ఎస్టీలకు 5 ఏళ్లు, ఓబీసీ (ఎన్‌సీఎల్)లకు 3 ఏళ్లు, పీడబ్ల్యూబీడీలకు కేటగిరీని బట్టి 10-15 ఏళ్ల సడలింపు ఉంటుంది. దరఖాస్తు ఫీజు జనరల్, ఈడబ్ల్యూఎస్, ఓబీసీ (ఎన్‌సీఎల్) అభ్యర్థులకు రూ.295. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ఈఎస్ఎం అభ్యర్థులకు ఫీజు లేదు.

పరీక్ష ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీ భాషల్లో 200 మార్కులకు ఉంటుంది. వ్యవధి 3 గంటలు. ప్రశ్నలు మల్టిపుల్ ఛాయిస్ విధానంలో ఉంటాయి. దీంట్లో జనరల్/ఓబీసీ/ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 40 శాతం, ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూడీ అభ్యర్థులు 35 శాతం కనీసార్హత మార్కులు సాధించాలి. సరైన సమాధానానికి ఒక మార్కు కేటాయిస్తారు. ప్రతి తప్పు సమాధానానికి 0.25 మార్కు తగ్గిస్తారు. డిస్క్రిప్టివ్ విధానంలోని ప్రశ్నలకు 10 మార్కులు ఉంటాయి. వీటికి రుణాత్మక మార్కులు లేవు.

జూనియర్ ఇంజినీర్ (సివిల్/ఎలక్ట్రికల్/మెకానికల్/ఈఅండ్‌సీ), సూపర్‌వైజర్ (ఐటీ), సూపర్‌వైజర్ (సర్వే), సీనియర్ అకౌంటెంట్, డ్రాఫ్ట్స్‌మ్యాన్ (సివిల్), డ్రాఫ్ట్స్‌మ్యాన్ (ఎలక్ట్రికల్/మెకానికల్) పోస్టులకు నిర్వహించే రాత పరీక్షలో మూడు విభాగాలు ఉంటాయి. పార్ట్-1లో సబ్జెక్టు సంబంధిత సబ్జెక్టులో 140, పార్ట్-2లో జనరల్ అవేర్‌నెస్ 30, పార్ట్-3లో రీజనింగ్ 30 ప్రశ్నలు ఉంటాయి.

- హిందీ ట్రాన్స్‌లేటర్ ప్రశ్నపత్రంలోనూ 3 భాగాలు, మొత్తం 110 ప్రశ్నలు ఉంటాయి. పార్ట్-1లో సబ్జెక్టుకు సంబంధించిన 40 మల్టీఛాయిస్, 10 డిస్క్రిప్టివ్ ప్రశ్నలు ఉంటాయి. పార్ట్-2లో జనరల్ అవేర్‌నెస్ ప్రశ్నలు 30, పార్ట్-3లో రీజనింగ్ ప్రశ్నలు 30 ఉంటాయి.

**పరీక్ష కేంద్రాలు:** అహ్మదాబాద్, బెంగళూరు, భోపాల్, భువనేశ్వర్, చండీగఢ్, చెన్నై, దేహ్రాదూన్, దిల్లీ, గ్యాంగ్‌టక్, గువాహటీ, హైదరాబాద్, ఈటానగర్, జైపుర్, జమ్మూ, కోల్‌కతా, అఖ్‌నవూ, ముంబయి, రాంచీ.

**దరఖాస్తుకు చివరి తేదీ:** 30.06.2023

**వెబ్‌సైట్:** www.nhpcindia.com

---

# తాజా ఇంటర్న్‌షిప్‌లు

### వర్క్ ఫ్రమ్ హోమ్

**బ్యాక్‌ఎండ్ డెవలప్‌మెంట్**
సంస్థ: స్టేర్‌అవుట్ గేమ్స్
స్టైపెండ్: నెలకు రూ.15,000-20,000
దరఖాస్తు గడువు: జూన్ 30
అర్హతలు: ఎక్స్‌ప్రెస్.జేఎస్, మాంగోడీబీ, నోడ్.జేఎస్, రెస్ట్ ఏపీఐ నైపుణ్యాలు
internshala.com/i/6a9caf

**సేల్స్ అండ్ మార్కెటింగ్**
సంస్థ: ఇంజినీర్స్ క్రెడిల్
స్టైపెండ్: నెలకు రూ.2,500
దరఖాస్తు గడువు: జూన్ 30
అర్హతలు: సేల్స్, సేల్స్ అండ్ మార్కెటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/8cde8e

### హైదరాబాద్‌లో

**ఫీల్డ్ సేల్స్**
సంస్థ: ఉడ్‌బాక్స్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జూన్ 30
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటంలో నైపుణ్యం
internshala.com/i/b0d663

**క్లయింట్ రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్**
సంస్థ: ఫిర్స్‌కోర్స్
స్టైపెండ్: నెలకు రూ.7,500
దరఖాస్తు గడువు: జూన్ 29
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడంలో నైపుణ్యం
internshala.com/i/d426d3

**హ్యూమన్ రిసోర్సెస్ (హెచ్ఆర్)**
సంస్థ: మైండ్‌స్పార్క్ ఎడ్ టెక్
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: జూన్ 29
అర్హతలు: రిక్రూట్‌మెంట్ నైపుణ్యం
internshala.com/i/5ab483

**ఫ్రీ-సేల్స్**
సంస్థ: కల్ట్‌ఫిట్ హెల్త్‌కేర్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జూన్ 29
అర్హతలు: ఇంగ్లిష్ మాట్లాడటం, సేల్స్ నైపుణ్యం
internshala.com/i/54df49

**ప్రొక్యూర్‌మెంట్-ఫీల్డ్ ఆపరేషన్స్**
సంస్థ: ప్రోడిజిట్
స్టైపెండ్: నెలకు రూ.15,000-20,000
దరఖాస్తు గడువు: జూన్ 30
అర్హతలు: ప్రొక్యూర్‌మెంట్- ఫీల్డ్ ఆపరేషన్స్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
internshala.com/i/7f7934

**సోషల్ మీడియా మేనేజ్‌మెంట్**
సంస్థ: టికెట్ ఫ్యాక్టరీ
స్టైపెండ్: నెలకు రూ.6,000
దరఖాస్తు గడువు: జూన్ 30
అర్హతలు: కంటెంట్, డిజిటల్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/d7efed

**మార్కెటింగ్**
సంస్థ: ర్యాపిడ్ కన్సల్టింగ్ గ్రూప్
స్టైపెండ్: నెలకు రూ.6,000-10,000
దరఖాస్తు గడువు: జూన్ 30
అర్హతలు: డిజిటల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/ea3a7a

**మెకానికల్ ఇంజినీరింగ్**
సంస్థ: డెఫినిట్ డిజైజెస్
స్టైపెండ్: నెలకు రూ.15,000-20,000
దరఖాస్తు గడువు: జూన్ 29
అర్హతలు: ఆటోడెస్క్ ఫ్యూషన్ 360, క్యాడ్ నైపుణ్యాలు
internshala.com/i/3cad7c